


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 01 మార్చి 2026 పేజీలు 07





అభివృద్ధి సంక్షేమ పథకాలను

## ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- అదిలాబాద్ ఎంపీ జి. నగేష్

**ఆదిలాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి. నగేశ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా)సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ విభాగాల పనితీరు, పథకాల అమలు తీరుపై ఎంపీ సుదీర్ఘంగా సమీక్ష జరిపారు.సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ, ప్రభుత్వ గ్రాంట్లు, నిధుల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను రాబోయే 45 రోజుల్లోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, ఇన్ టైమ్‌లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

మిగితా..2లో

అర్హులైన ఉపాధి కూలీలకు

## పని కల్పించాలి

- రాష్ట పంచాయతి రాజ్ గ్రామీణాభివృదిశాఖ కమిషనర్ దివ్య దేవరాజన్

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం క్రింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాది హామీ పని కల్పించాలని రాష్ట పంచాయతి రాజ్ గ్రామీణాబివృద్ధి శాఖ కమిషనర్ దివ్యదేవరాజన్ అన్నారు శనివారం హైదరాబాదు నుండి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్‌లు గ్రామీణాబివృద్ధి శాఖ అధికారులు,ఎం పి డి ఓ లు,ఎ పిఎంలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ఆమె కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ జాబ్ కార్డ్ కలిగి వున్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. ఆదిశగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఇ జి యస్ ఎ పి ఓ లు ప్రతి గ్రామములో కూలీలతో మాట్లాడి పనికి వచ్చేలా సమావేశాలు నిర్వహించాలన్నారు. పని ప్రదేశాల వద్ద కూలీలకు త్రాగు



నీరు, నీడ,ఓ ఆర్ యస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.

మిగితా 2లో



విద్యార్థుల ఆరోగ్యం పట్ల

## ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, విద్యా బోధన తీరు, పరిసరాల పరిశు భ్రత, పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ప్రభుత్వం మెనూ ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, విద్యారంగ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశు భ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులు తయారు చేసిన మట్టి ఆకృతులను పరిశీలించారు. అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఇంటి నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలకు

## ఎంపిక పోటీలు

- జిల్లా కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

2026 -27వ సంవత్సరానికి గాను ప్రభుత్వ క్రీడ పాఠశాలలో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థినీ విద్యార్థుల ఎంపికకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలలో 2026 -27 విద్యా సంవత్సరానికి గాను 4వ తరగతిలో ప్రవేశానికి మార్చ్ 4వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులకు మార్చ్ 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు మండల స్థాయి పోటీలో ఉంటాయని, ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు మార్చి 28వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని ఏప్రిల్ 27 నుండి మే 1వ తేదీ వరకు రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్రీడా పాఠశాలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన వారికి మే 13, 14 తేదీలలో కౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు. హకీంపేటలో బాలురలకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు, కరీంనగర్ లో బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు, ఆదిలాబాద్ లో బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లకు ఎంపిక జరుగుతుందని తెలిపారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్, 6 × 10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు మొత్తం 9 విభాగాల్లో 27 మార్కులకు గాను ఫిజికల్ పరీక్షలతో పాటు వయసు ధృవీకరణ, బోన్ అబ్ నార్మలిటిస్ లో మెడికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 3వ తరగతి చదువుతూ 01-09-2017 నుండి 31-08-2018 మధ్య పుట్టిన వారికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా ఉండే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

క్రమశిక్షణ, ఫిట్నెస్ పోలీస్ శాఖకు

## మూలాధారం

- వీక్లీ పరేడ్‌తో పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం
- ఆరోగ్య పరిరక్షణతోనే సమర్థవంతమైన విధినిర్వహణ
- విధినిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

2లో



# అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - అదిలాబాద్ ఎంపీ జి. నగేష్

**మొదటి పేజీ తరువాయి...**

ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. అలాగేవ్యవసాయ రంగంపై సమీక్షిస్తూ, సాగు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన అమలుపై ఆరా తీశారు. ప్రతి రైతుకూ సాయిల్ హెల్త్ కార్డులు అందేలా జిల్లా వ్యవసాయ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు. పశువ్యాధి నియంత్రణ, ఉద్యానవన శాఖ ద్వారా అందుతున్న ప్రోత్సాహకాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూనే, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు. ప్రభుత్వ




పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయాలని, మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పాటించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఎంపీ సూచించారు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. యువతకు పీఎం కౌశల్ వికాస్ యోజన ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఎంపీ సూచించిన విధంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ అభివృద్ధి లక్ష్యాలను చేరుకుంటామని వివరించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డి ఆర్ డి ఓ రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఉపాధి కూలీలకు పని కల్పించాలి

## - రాష్ట పంచాయతి రాజ్ గ్రామీణాబివృద్ధి శాఖ, కమిషనర్ దివ్య దేవరాజన్

**మొదటి పేజీ తరువాయి...**

కూలీలకు పని కల్పించని వారి పై చర్యలు, తీసుకుంటామన్నారు. ఇంకా కొన్ని గ్రామాలలో ఉపాది హామీ పని మొదలు పెట్టలేదన్నారు. అధికారుల సమన్వయంతో వ్యవహరించి ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఎం డెవిడ్, మండల పరిషత్ అధికారులు ఇ జి యస్ ఎ పి ఓ లు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాబ్ కార్డు కలిగి వున్న ప్రతి ఒక్కరికి పని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ప్రారంబం కాని గ్రామాలలో వెంటనే కూలీలకు పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పని ప్రదేశాలలో కూలీలకు త్రాగు నీరు, నీడ ఓ ఆర్ యస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మండల పరిషత్ అబివృద్ధి అధికారులు ఇ జి యస్, ఎ పి ఎం లు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, ఫిట్నెస్ పోలీస్ శాఖకు

# మూలాధారం

**- వీక్లీ పరేడ్‌తో పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం**

**- ఆరోగ్య పరిరక్షణతోనే సమర్థవంతమైన విధినిర్వహణ**

**- విధినిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి వీక్లీ పరేడ్, జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది. సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనని ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విధులు







నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు ,చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించి పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. మరియు రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. మరియు సమయం దొరికినప్పుడు కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలని, క్రమశిక్షణతో కూడిన విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ పరేడ్ లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి (అడ్మిన్) నిర్మల్ ఏఎస్పీ సాయికిరణ్,ఇన్స్పెక్టర్లు నైలు , కృష్ణ, సమ్మయ్య, రిజర్వ్ఇన్స్పెక్టర్లు రామ్ నిరంజన్ రావ్, రామక్రిష్ణ, ఎస్ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా

# శ్రీనివాస్ రావు బాధ్యతల స్వీకరణ

**మంచిర్యాల,ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల రాజస్వ మండల అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పూర్తి అదనపు



బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పని చేసిన పి.చంద్రయ్య పదోన్నతిపై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విధులు నిర్వహిస్తున్నారు.

# లోవోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

## - ప్రజల సమస్యకు వెంటనే స్పందించిన మాజీ సర్పంచ్ మేకల ప్రసాద్

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 28, సూర్య మెజార్ న్యూస్**

మండల కేంద్రంలోని 2వ వార్డులో గత కొంతకాలంగా లోవోల్టేజ్ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. విద్యుత్ సరఫరా సరిగా లేక గృహోపకరణాలు పనిచేయకపోవడం, రాత్రి వేళల్లో చీకటి నెలకొనడం, చిన్న వ్యాపారాలపై ప్రభావం పడడం వంటి ఇబ్బందులు ప్రజలను ఆందోళనకు గురిచేశాయి. ఈ పరిస్థితిని తెలుసుకున్న చింతలమానేపల్లి మాజీ సర్పంచ్ మేకల ప్రసాద్ వెంటనే స్పందించారు. విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి సమస్య తీవ్రతను వివరంగా తెలియజేసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని పట్టుదలగా ఫాలోఅప్ చేశారు. అధికారులు స్పందించి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను



ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం 2వ వార్డులో విద్యుత్ సరఫరా సజావుగా కొనసాగుతోంది. లోవోల్టేజ్ సమస్య పూర్తిగా తొలగిపోవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ ఎప్పటికప్పుడు స్పందిస్తున్న మేకల ప్రసాద్‌కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. "సమస్య తెలిసిన వెంటనే చర్యలు తీసుకోవడం అభినందనీయం" అని స్థానికులు పేర్కొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ముధోల్,ఫిబ్రవరి26,సూర్య మేజర్ న్యూస్**




జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఆరైవ్- అలైవ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ముధోల్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఉదయం 10:30కు ఉచిత నేత్ర శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముధోల్ ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వ హించే నేత్ర కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా లు ముఖ్యఅతిథు లుగా హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సురక్షిత ప్రయాణానికి స్పష్టమైన చూపు మొదటి అడుగని పేర్కొన్నా రు. డ్రైవర్లు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.


## ప్రభుత్వ హార్టికల్చర్ ఫామ్ లో

# అగ్ని ప్రమాదం

**--50 పామాయిల్ చెట్లు కు మంటలు**

**కాగజ్ నగర్ రూరల్ , ఫిబ్రవరి 28( సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని జంబుగా ప్రభుత్వ హార్టికల్చర్ ఫామ్ లో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మొత్తం 80 ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటలున్నాయి. ఇందులో 6 ఎకరాల విస్తీర్ణంలో380 ఆయిల్ ఫామ్ చెట్లు ఉన్నాయి. మిగతా 25 ఎకరాల్లో మామిడి చెట్లు, 5 ఎకరాల్లో సపోటా, నిమ్మ చెట్లు ఉన్నాయి. ఈ పండ్ల తోటలో మధ్యలో సబ్ స్టేషన్ నుంచి జంబుగా గ్రామానికి ప్రధాన విద్యుత్ లైన్ అనుసంధానం చేయబడింది. కోతులు చెట్ల కొమ్మలను విరగగొట్టి విద్యుత్ తీగలపై పడవేయడంతో ఈ అగ్ని ప్రమాదం సంభవించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. గతంలో పలుసార్లు ఇలాంటి సంఘటనలు జరిగినప్పటికీ చెప్పుకోదగ్గ స్థాయిలో చెట్లకు నష్టం జరగలేదని సమాచారం. కానీ ఈ దఫా జరిగిన అగ్ని ప్రమాదంలో పెద్ద మొత్తంలో నష్టం జరిగి, ఉద్యానవన తోటకు పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లింది. ఇక్కడి పండ్ల తోటల ఫామ్ గురించి జిల్లా ఉన్నతి సాయి అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నారని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. గతంలో 1986 సంవత్సరంలో ఇక్కడ తెలుగుదేశం పార్టీ హయంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలోఈ గ్రామంలో జంబుగా పండ్ల తోటల, శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయబడింది. గత కొన్ని దశాబ్దాల పాటు ఎంతో మంది కూలీలకు ఇక్కడ అవకాశాలు దొరికేవి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## ఆదివాసీలు చదువుకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**



ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని, వైద్య సదుపాయాలు మరింత చేరువ చేసే ఉద్దేశంతో శనివారం గాదిగూడ మండలం పొన్నూరు గ్రామం,



ధాభా బి గ్రామం నందు ఆదివాసీలకు ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం, ఆదిలాబాద్ నుండి ప్రముఖ ప్రైవేటు వైద్యుల సహాయంతో నిష్ణాతులైన డాక్టర్లచే నిర్వహించబడింది. మొదటగా ఆదివాసి డప్పు వాయిద్యాల నడుమ జిల్లా ఎస్పీ కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ వైద్య శిబిరం నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు విద్యకు మొదటి ప్రాధాన్యత కేటాయించాలని, నాటు వైద్యాన్ని నమ్మకుండా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని సూచించారు. అభివృద్ధిని కోరుకునేవారు సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉండాలని అలాంటి వారి సమాచారం వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలని తెలిపారు. గంజాయి నిర్మూలనకై జిల్లా పోలీసులు చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని, గంజాయి పండించడం, రవాణా చేయడం, సేవించడం, చట్టరీత్య నేరమని, గంజాయి అలవాటు పడిన వారికి డి అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్సను అందజేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించడం వల్ల ప్రభుత్వ పథకాలు రాకుండా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఆదివాసి యువత కోసం ప్రత్యేకంగా మార్చి 10 న జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొని వరంగల్, హైదరాబాద్ లాంటి నగరాలలో ఉద్యోగాలకై వెళ్లవలసి ఉంటుందని, గ్రామాలను వదిలి ప్రభుత్వ ప్రైవేటు, ఉద్యోగాలను సాధించి గ్రామాల పేరును, కీర్తి ప్రతిష్టలను పెంచేలా కష్టపడి చదవాలని సూచించారు. అదేవిధంగా ఆదివాసీలు తమ సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించాలని, ప్రజలు ఎలాంటి వైద్య సేవలకైనా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలి అన్నారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడకుండా, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించి తమ కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. యువత మంచి విద్య తో ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించి గ్రామాల,ప్రజల అధివృద్ధికి సహాయ పడాలని తెలిపారు. ఆదివాసిలు అన్ని రకాలుగా అభివృద్ధి చెంది, ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. త్వరలో ఆదివాసి గ్రామాల్లో ఒక ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అరైవ్ అలైవ్ 2.0 లో భాగంగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ హెల్మెట్ ధరించాలి అని తెలిపారు. ఆదిలాబాద్ లోని ఐఎంఎ, ఐడిఎ వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఎస్సైలు పి ప్రణయ్ కుమార్, శ్రీ సాయి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు శరత్ రెడ్డి, సందీప్ రెడ్డి, చంద్రశేఖర్, వివేక్, విజయ రాహుల్, రాహుల్ పుష్కర్, సందీప్ రెడ్డి, సిద్ధార్థ్, ఆనంద్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు వైద్య బృంద సభ్యుడు శాంత రాజ్, గ్రామ సర్పంచ్ కోడప కన్ను, నాయకులు యోగేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ

**మంచిర్యాల,ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్ :**

రాయితీపై డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ ఆర్.కె.వి.వై. - ఎస్.ఎం.ఎ.ఎం. 2025- 26 సంవత్సరానికి గాను జిల్లాకు 10 వ్యవసాయ డ్రోన్లను కేటాయించడం జరిగిందని, ఇందులో 3 డ్రోన్లు మంచిర్యాల డివిజన్, 3 డ్రోన్లు చెన్నూర్ డివిజన్, 2 డ్రోన్లు బెల్లంపల్లి డివిజన్, 2 భీమిని డివిజన్ లకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ డ్రోన్లను 40 శాతం / 4 లక్షల రూపాయల రాయితీపై అందించడం జరుగుతుందని, జిల్లాలోని ఎఫ్.పి.ఓ.లు/ స్వయం సహాయక సంఘాలు/ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రూప్ కేటగిరీ కింద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉద్యానవన, ఆయిల్ పామ్ యంత్ర పరికరాలకు వ్యక్తిగతంగా రైతులు దరఖాస్తు చేసుకునే విధంగా సంబంధిత ఎ.డి.ఎ.లు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రూప్ క్యాటగిరి క్రింద డ్రోన్లు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ తప్పనిసరి అని తెలిపారు.

## విజేత పాఠశాలలో

### పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అత్యంత కీలకమైనదని విజేత పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మస్కాపూర్ విజేత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ జీవితంలో అత్యంత కీలకమైన మలుపు 10వ తరగతితోనే ప్రారంభం అవుతుందని అన్నారు. ఏ వ్యక్తి అయినా జీవితంలో ఉన్నత స్థాయి



చేరుకోవాలంటే 10వ తరగతి కీలకమని అన్నారు. 10వ తరగతి తర్వాత ఆ విద్యార్థికి ఉన్నటువంటి ఆకాంక్షను బట్టి ఉన్నత విద్యకు మార్గం ఏర్పడుతుందని అన్నారు. ఆనవాయితీగా పాఠశాల స్థాయిలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి చదువుతూ పాఠశాలను విడిచి వెళ్లే విద్యార్థులను అభినందిస్తూ వీడ్కోలు సభ ఏర్పాటు చేయటం జరుగుతుందని అన్నారు. 10వ తరగతి విద్యార్థులు 9వ తరగతిలో ఉన్న విద్యార్థులకు దిశ, నిర్దేశం చేస్తూ వీడ్కోలుగా పలికే సందర్భం జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఇందులో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, న్యాయవాది వెంకట్ మహేంద్ర , లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**నస్పూర్, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్:**

సైన్స్ తోని దేశాభివృద్ధి సాధ్యమని నస్పూర్ లోని సృష్టి పాఠశాల కరస్పాండెంట్ అంబాల రాజ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అబ్బురపరిచే విధంగా వివిధ రకాల ప్రాజెక్టులు ఆకర్షించాయి.



ఈ సందర్భంగా కరస్పాండెంట్ అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ, సైన్స్ ప్రదర్శనలతో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలు బయటపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాది పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రజిత, వైస్ ప్రిన్సిపల్ రమ, టీచర్లు స్వరూప, దీపికా, రమ్య,సంకీర్తన,విద్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు

**జన్నారం, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలోని పొనకల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసి, ప్రదర్శించిన వివిధ రకాలైన సైన్సు ప్రాజెక్టులు, మోడల్లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని పొనకల్ గ్రామపంచాయతీ



సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను వారు స్వయంగా పరిశీలించి, చిన్నారులతో ముచ్చటించారు. చక్కటి సైన్స్ ఫెయిర్ ఏర్పాటుచేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ మూల రేణుక, ఉపాధ్యాయులు కే రాజేశం, ఉపాధ్యాయులు కే శ్రీకాంత్, బి వనిత, కే సుజాత, సమీన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చదువుపై ఆశక్తి పెంచుకోవాలి : కావేరి

**నార్నూర్ ,ఫిబ్రవరి 28 ,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు చదువుపై ఆశక్తి పెంచుకుంటేనే భవిష్యత్తు బంగారంలాగా ఉంటుందని సర్పంచ్ బాణోత్ కావేరి అన్నారు. ఈసందర్బంగా మండల కేంద్రంలోనీ బాలికల గిరిజన ఆశ్రమ హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మరియు సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమములో పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతు.. విద్యార్థులు ఉన్నత లక్ష్యలను



నిర్దేశించుకోవాలని సూచించారు. చదువుకుంటేనే జీవితంలో ఉన్నంతగా ఏడిగి తల్లితండ్రుల కలలను నిజం చెయ్యగలమన్నారు. అనంతారం విద్యార్థులు నిర్వహించిన స్ంస్కృతిక కార్యక్రమాలు ఏంటో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ విట్టల్, వార్డెన్ వనిత, పిడి విశ్వనాథ్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయుల లేమితో విద్యార్థుల చదువుకు ఆటంకం

**సిరికొండ, ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్**

గత నాలుగు రోజులుగా కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు హాజరు కావడం లేకపోవడంతో విద్యార్థుల చదువు తీవ్రంగా దెబ్బతింటోంది.ప్రతిరోజూ పాఠశాలకు చేరుకుంటున్నా, పాఠాలు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందోర్ మహేంద్రర్పెందోర్ మహేందర్, సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలో తక్షణమే ఉపాధ్యాయులను నియమించి విద్యార్థుల చదువుకు అంతరాయం రాకుండా చూడాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారకూడదని, పాఠశాల సమస్యపై ప్రభుత్వం నుండి తక్షణమే స్పందన కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు మెస్రం నగేష్మెస్రం నగేష్, గ్రామ సర్పంచ్ పట్టెపు లక్ష్మణ్పట్టెపు లక్ష్మణ్, గ్రామస్థులు మడవి అశోక్మడవి అశోక్, అమృత్అమృత్, నైనేని రవీందర్నైనేని రవీందర్ పాల్గొన్నారు.




## ఘనంగా న్యూ నలదా పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు


**ఉట్నూర్ ,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండలంలోని లింగోజితండా ఎక్స్ రోడ్డు గ్రామం న్యూ నలదా పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ డే ను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కరెస్పాండంట్ జాదవ్ వసంత్ రావు మాట్లాడుతూ.. భారత్ విజ్ఞానాన్ని ప్రపంచ యువనిక పై చాటి చెప్పి న రామన్ ఏపెక్ట్ ఆవిష్కరించిన్న రోజు ను గుర్తు చేస్తూ జాతీయ సైన్స్ దినోత్సవం ను జరుపుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు సొంతగా తయారు చేసిన ప్రయోగల గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దొంగ నోట్లు చెలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్





**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 28, సూర్య క్రైమ్ న్యూస్ :** పట్టణంలో కలకలం రేపిన దొంగ నోట్ల చెలామణి దందా ముఠా వివరాలను శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ వెల్లడించారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం, మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల పెట్రోల్ బంక్ లో బుధవారం స్విఫ్ట్ కార్ లో వచ్చిన కానుగంటి క్రాంతికుమార్ అనే వ్యక్తి రూ. 1500 ల పెట్రోల్ కొట్టించుకుని వెళ్లగా, అవి దొంగ నోట్లని గుర్తించిన బంక్ సిబ్బంది పెట్రోల్ బంక్ ఓనర్ కు తెలుపగా, వారు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ దొంగ నోట్ల చెలామణిలో ఏ1గా ఉన్నటువంటి కానుగంటి క్రాంతి కుమార్,రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే ఇటిక్యాల నివాసి.ఇతను ఏ 2 గడికొప్పుల రవీందర్ ఆటో డ్రైవర్, లక్షెట్టిపేట ఏ 3 తాండ్ర ప్రకాష్, ఆర్కె 6 శ్రీరాంపూర్,ఏ 4 కొంక మధుకర్, వెంకట్రావ్ పేట్, ఏ 5 సుంకే సురేష్, గోదావరి ఖని, ఏ 6 కామిని అనిల్, సుల్తానాబాద్‌ల ద్వారా ఆంధ్ర ప్రదేశ్ లోని కాకినాడ నుంచి దొంగ నోట్లు తెచ్చి చెలామణి చేస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. కాకినాడకు చెందిన రాము, రవిల నుంచి నకిలీ కరెన్సీ రూ. 5,98,500/- తెచ్చి చెలామణి చేయడానికి ప్రయత్నించే క్రమంలో స్థానిక పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు.ఏ7 రాం నాయక్, బెంగులూరు బేకరీ, లక్షెట్టిపేట,ఏ8 నాగునూరి రాము, మోదేలా, లక్షెట్టిపేట, ఏ9 దేవబోయిన సంపత్, బెజ్జంకి,



సిద్దిపేట జిల్లా,ఏ10 కడమండ్ల తిరుపతి, జెండా వెంకటాపూర్, ఏ11 గోళ్ళ కుమారస్వామి, పెర్కపల్లి, పెద్దపల్లి జిల్లా,ఏ12 బండారి సత్యనారాయణ,రంగపేట, లక్షెట్టిపేటకు చెందిన వారని ఏసీపీ తెలిపారు. కాగా ఏ 13 రాము, ఏ 14 రవిలు ఇద్దరూ పరారీలో ఉన్నారని వివరించారు. కాకినాడ నుంచి జరుగుతున్న నోట్ల రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి విచారణ చేస్తున్నట్లు ఏసీపీ వెల్లడించారు. నకిలీ కరెన్సీ రూ. 5,98,500/-లతో పాటు నిందితులు వాడిన 3 కార్లు, 12 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు, ప్రజలు ఈ దొంగ నోట్ల చెలామణి జరుగుతున్న క్రమంలో అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ కోరారు. కేసును చాకచక్యంగా చేధించిన లక్షెట్టిపేట సీఐ రమణ మూర్తి, ఎస్సై లు గోపతి సురేష్, తాసోద్దీన్, సిబ్బందిని ఏసీపీ ప్రకాష్ అభినందించారు.

## టైలర్ రాజులదేవి వెంకటరమణ కి సన్మానం

**సిరికొండ, ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్**

టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా సిరికొండ గ్రామానికి చెందిన సీనియర్ టైలర్ రాజులదేవి వెంకట రమణ ని గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి శాలువాతో



సన్మానించి టైలర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోకల రాజు, కాంగ్రెస్ నాయకుడు కంచం లక్ష్మణ్, ఫీల్డ్ ఆఫీసర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**గుడిహత్నూర్ ఫిబ్రవరి 28 మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని ముత్నూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అన్ని కులాల వారు ఐక్యమత్యంతో ఉండే



గ్రామంలో గ్రామస్తుల కోరిక మేరకు పది లక్షల ఇందులో మంజూరైన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మించడం వల్ల ఎస్సీ కాలోని వాసుల కు చిన్నచిన్న కార్యక్రమాలు చేయడానికి వీలుంటుందని అన్నారు.కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి అయిన తరువాత గ్రామస్తులంతా ఐకమత్యంగా ఉండి అవసరం ఉన్నవారు కమ్యూనిటీ హాల్లో శుభకార్యాలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ కరుణ, ఉప సర్పంచ్ సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు రాథోడ్ ప్రతాప్ జాదవ్ రాం జీ,నాయకులు తిరుమల్ గౌడ్, రవి నాయక్, జాదవ్ భీం రావ్,సంజీవ్ ముండే, దోమకొండ సుధాకర్, జాఫర్, ఖలీల్, భూమన్న, రంగుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి: అనిల్ జాదవ్

**గుడిహత్నూర్ ఫిబ్రవరి 28 మేజర్ సూర్య న్యూస్:**

పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం ఉందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు



చెందిన 51 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తల్లిదండ్రులకు ఆడబిడ్డల పెళ్లి చేయడానికి భారం కాకూడదని ఈ పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు.ఈ డబ్బులు వృధా చేయకుండా తమ అవసరాలకు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కవితా రెడ్డి, డి.టి. భాగ్యలక్ష్మి, ఆర్ ఐ వినోద్ రావు, ఆయా గ్రామాల సర్పంచులు ఆడే.శీలా, రాథోడ్ ప్రతాప్, ఇమ్రాన్ ఖాన్, జాదవ్ కరుణ, జాదవ్ జితేందర్,ఉప సర్పంచ్ నిఖిల్ , బిఆర్ఎస్ నాయకులు తిరుమల గౌడ్, పవార్ రవి నాయక్,సంజు ముండే,తెలంగే మాధవ్, దోమకొండ సుధాకర్,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్చీ కోసం కిరికిరి

**కాగజ్నగర్, ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నుకోబడ్డ మున్సిపల్ కౌన్సిలర్ల మొట్టమొదటి సమావేశం శనివారం రోజు ప్రారంభమైన కొద్దిసేపటికే రసాభాసగా మారి బి.ఆర్.ఎస్ కు చెందిన కౌన్సిలర్లు ధర్నా నిర్వహించడం



విశేషం.ఇటీవల వైస్ చైర్మన్‌గా ఎన్నికైన అనితకు కౌన్సిల్ సమావేశంలో చైర్మన్, కమిషనర్లతో సమానంగా వారి పక్కన కుర్చీ వేయకుండా వైస్ చైర్మన్ పదవికి గౌరవమివ్వకుండా అందరు కౌన్సిలర్ల వలె ఆమెను కూడా సాధారణంగా కూర్చోబెట్టడంపై అభ్యంతర వ్యక్తం చేస్తూ బి ఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయంలో ధర్నాకు దిగి కమిషనర్ తిరుపతితో వాగ్వి దానికి దిగి కాసేపు రసాభాస చేశారు.విషయం తెలిసిన కాగజ్నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చి కౌన్సిలర్లను శాంతింప చేశారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికులు నిరసన

**కడెం సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట అర్ద నగ్న ప్రదర్శన నిర్వహించి వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ మాట్లాడుతూ... ప్రభుత్వం గత మూడు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడంతో వారు పస్తులుండే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల వేతనాలు వెంటనే వారి అకౌంట్లో జమ చేయాలని అదేవిధంగా పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు




**గుడిహత్నూర్ ఫిబ్రవరి 28 మేజర్ సూర్య న్యూస్:**

మండల కేంద్రంలోని జవహార్ నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఇచ్చోడ నుండి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఎర్టిగా కారును వెనుక నుండి అతివేగంగా లారీ ట్రైలర్ వాహనం ఢీ కొనడంతో ఎర్టిగా కారు 44 జాతీయ రహదారి పై నుండి కింద ఉన్న సర్వీస్ రోడ్డుపైకి బోల్తాపడడంతో ఆ కారులో ప్రయాణిస్తున్న నాజేరా బేగం మృతి చెందగా ఆమె భర్త అబ్దుల్ ఖదీర్, కారు డ్రైవర్ మోహన్ లకు తీవ్ర గాయాలయ్యాయి.కారును ఢీ కొట్టిన అనంతరం లారీ ట్రైలర్ అదుపుతప్పి జాతీయ రహదారిపై నుండి సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న ఓ ఇంటి వద్దకు దూసుకెళ్లి నిలిచిపోవడంతో ప్రమాదం తప్పింది.ప్రమాదసమయంలో లారీ డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడని స్థానికులు తెలిపారు.గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ లోని రిమ్స్ కు తరలించారు.మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## చదువుపై ఆశక్తి పెంచుకోవాలి సర్పంచ్ కావేరి

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులు చదుపై ఆశక్తి పెంచుకుంటేనే భవిష్యత్తు బంగారంలాగా ఉంటుందని సర్పంచ్ బాణోత్ కావేరి అన్నారు. మండల కేంద్రంలోనీ బాలికల ఆశ్రమ హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మరియు సైన్స్ డే లో ముఖ్య అతిథి హాజరయ్యారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యలను నిర్దేశించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ విట్టల్, వార్డెన్ వనిత, పిడి విశ్వనాథ్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## రైతులకు ప్రకృతి వ్యవసాయ పై అవగాహన కార్యక్రమం

**పెంచికల్ పేట్ , ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండలం కమ్మర్గాం క్లస్టర్లో ఎన్ఎంఎన్ఎఫ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగిందనీ ఏఓ రామకృష్ణ తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, మట్టి ఆరోగ్య పరిరక్షణ, రసాయనాల వాడకం తగ్గించడం, జీవామృతం,



ఘనజీవామృతం, వర్మీ కంపోస్ట్తో పాటు సహజ ఎరువుల తయారీ-వాడకం పై వివరాలు చర్చించారు. మట్టి పరీక్షల అవసరం, సమతుల్య ఎరువుల వాడకం, పంటల సుస్థిర సాగు మార్గాలు, ప్రభుత్వ పథకాలపై దృష్టి, ప్రకృతి వ్యవసాయం చేసి మంచి ఫలితాలు సాధించాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ సూచించారు. ఆర్గానిక్ పంటల సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచు కొంద్ర సులోచన గౌడ్,ఆర్ఐ రాజేష్,వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ కృష్ణ, సాయిల్ టెస్టింగ్ ల్యాబొరేటరీస్ ప్రతినిధి వెంకటేష్,జీపీఓ అనిల్,సీఆర్పీలు మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన సామాగ్రి

**కడెం. సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కొత్త మైసంపేట్ గ్రామానికి చెందిన కోవా రాధాబాయి ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం జరిగి ఇంట్లో ఉన్న మంచం తో పాటు ఇతర సామాగ్రి అగ్నికి ఆహుతయ్యాయి.గమనించిన కాలనీవాసులు



హుటాహుటిన అక్కడకు చేరుకొని మంటలను ఆర్పివేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. తమకు నష్ట పరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### - వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ దృక్పథం పెరుగుతోంది

### - మండల విద్యాధికారి రమేష్ రాథోడ్, ప్రిన్సిపాల్ ఎం. రమేష్

**మందమర్రి, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనలు, మోడళ్లు, ప్రయోగాలు, పోస్టర్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని మండల విద్యాధికారి రమేష్ రాథోడ్, ప్రిన్సిపాల్ ఎం. రమేష్ తెలిపారు. సి.వి. రామన్ స్ఫూర్తితో విద్యార్థులు 60కు పైగా సైన్స్ మోడళ్లను తయారు చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రత్యేక అతిథులుగా వచ్చిన ఎంఈఓ రమేష్ రాథోడ్, ప్రిన్సిపాల్ రమేష్ వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలను అభివృద్ధి చేసుకుని ఉన్నత లక్ష్యాల సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఒకే రోజు కాకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి అయినా పాఠశాలల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తే విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, సిబ్బంది, డీన్ రవి, ప్రైమరీ ఇంచార్జి సునీత, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పర్సనల్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం

**మందమర్రి, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని పర్సనల్ విభాగం అధికారులతో ఏరియా డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్ అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పర్సనల్ డిపార్ట్ మెంట్ అధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో ఉద్యోగుల వివరాల నమోదు, గ్రాట్యుటీ చెల్లింపులు, కారుణ్య



నియామకాల పురోగతి, కోర్టు కేసుల వివరాలు వంటి అంశాలపై సమీక్షించారు. అనంతరం డీజిఎం మాట్లాడుతూ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం పొందవలసిన టర్మినల్ బెనిఫిట్స్ నిర్దిష్ట గడువులోపు అందేలా చర్యలు తీసుకోవాలని, కారుణ్య నియామకాల ప్రక్రియను ఆలస్యం చేయకుండా అర్హులైన వారికి వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులు తమ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకో వాలని, ఎలాంటి లోపాలు లేకుండా సరి చూసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కోర్టు కేసుల గురించి కూడా సమీక్షించి జీరో పెండెన్సీ దిశగా ప్రతీ ఒక్క అధికారి పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ మహమ్మద్ ఆసిఫ్, సీనియర్ పర్సనల్ అధికారి కార్తీక్, వంశీ, కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## దరోగపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీవో

**పెంచికల్ పేట్,ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్పేట్ మండలం దరోగపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్టుపెల్లి కృష్ణవేణి-హరీష్ సూచనల మేరకు ఎంపీవో మహేందర్ రెడ్డి దరోగపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీవో మహేందర్ రెడ్డి పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం అందించేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, కేంద్రంలో సమయపాలన పాటించాలని




అంగన్వాడీ సిబ్బందిని సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అవసరమైన విద్య,మధ్యాహ్న భోజనాల పై ఉపాధ్యాయులకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సెక్రెటరీ మధుకర్, నాయకులు బొట్టుపల్లి హరీష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం రోజు సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల తెలిపారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీవీ రామన్ స్ఫూర్తితో విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమాజానికి ,దేశానికి ఉపయోగపడే ఆవిష్కరణలు రూపొందించాలనీ,అనేక సమస్యలకు పరిష్కారం చూపే విధంగా నూతన ఆవిష్కరణలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లా ప్రతిభను చాటాలన్నారు. నూతన ఆవిష్కరణలు సమాజానికి వాటి ఉపయోగం అనే అంశంపై సెమినార్ నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, భారతి, భాగ్యశ్రీ, ఉజ్వల, ఆత్మారాం, గంగభవాని, సమ్మయ్య, సంతోష్, లక్ష్మి, నాగరాణి, విజయ్, మౌనిక తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరోగ్యమే ..మహాభాగ్యం

**ముధోల్,19ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**

ఆరోగ్యమే మహాభాగ్యం అనేది వోల్టేస్ (ఇంటర్నేషనల్) తోనే సాధ్యమని టాప్ 30 ఇంటర్నేషనల్ లీడర్ తులసి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లో బ్లాక్ జీన్నర్ క్యాంపెరియా పారీ ఫ్లోరియా (నల్ల అల్లం ) తో ఔషధాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..



ఆహారం ఔషధమని నమ్మిన వోల్టాస్ ఇంటర్నేషనల్ వారి గొప్ప ఔషధం నల్ల అల్లం అని అన్నారు. దీర్ఘకాలిక సమస్యల నుండి ప్రతి ఒక్కరికి సంపూర్ణమైన ఆరోగ్యం అందించేందుకు మలేషియా నుండి భారతదేశానికి వచ్చిందన్నారు. దీంతో మానవ శరీరంలో అన్ని రకాల విషపదార్థాలు బయటకి పంపిస్తుందన్నారు. వాపులు, నొప్పులు , శరీరంలో కణాల పెరుగుదలను పెంపొందిస్తుందని తెలియజేశారు. ఈ దుంపల నుండి నల్ల అల్లం సుమారు 34 రకాల వ్యాధులకు సహజ సిద్ధంగా పనిచేస్తుందన్నారు. అదే విధంగా విటమిన్ సి, కె, బి, జింక్,ఐరన్, కాల్షియం, మెగ్నీషియం పోషకాలు బ్లాక్ జంజీర్ (నల్ల అల్లం) తో సమకూర్తుందన్నారు. వీ ఆర్ ఇంటర్నేషనల్ స్పీకర్ తులసిని స్థానిక సర్పంచ్ ఎజాజుద్దీన్,నాయ కులు, వైద్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి పిఎంపి వైద్యుల జిల్లా ఉపాధ్యక్షులు చాతరాజు దుర్గాప్రసాద్, మండల ఆర్ఎంపీల సంఘం అధ్యక్షులు నర్సయ్య, వైద్యులు సిద్ధిక్,నాయకులు పోతన్న యాదవ్, ఆఫ్రోజ్ ఖాన్,విశ్వంబర్,తాటివార్ రమేష్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ వాడడం వలన అక్రమాలను అరికట్టవచ్చు

**జన్నారం, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం డివిజన్ ఇంధనపెల్లి అటవీ ప్రాంతంలో శనివారం రోజున హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుండి వచ్చిన జియో ఇన్ఫర్మేటిక్ సిస్టం() అధికారి రవి కిరణ్ మరియు సిబ్బంది జన్నారం అటవీశాఖ సిబ్బందికి డ్రోన్ వాడకంపై శిక్షణ ఇచ్చారు. డ్రోన్ వాడకం వలన అటవీ పర్యవేక్షణ సులభం అవుతుందని, విలువైన చెట్లను నరికే వారిని, అక్రమ రవాణా చేసే వారిని, ఇసుక రవాణా



చేసే వారిని సులభంగా కనుక్కోవచ్చని అలాగే వన్యప్రాణుల కదలికలు, అడవిలో సంభవించే మంటలను కనుగొనవచ్చని శిక్షణాధికారులు తెలిపారు. ఇకనుండి జన్నారం డివిజన్లో నిరంతరం డ్రోన్ ద్వారా పర్యవేక్షణ ఉంటుందని, రాత్రి సమయంలో కూడా థర్మల్ సిగ్నిచర్(జంతువు తన చుట్టూ ఉన్న పరిసరాల కంటే ఎక్కువ వేడిని విడుదల చేస్తుంది. ఈ వేడి రేడియేషన్ ను థర్మల్ సిగ్నిచర్ అంటారు.) ద్వారా పనిచేస్తుందని ఇంధన పెల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు.

## 30 పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ నితిక పంత్.

**కాగజ్నగర్, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్ :**

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత



వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి ఫిబ్రవరి 28 వ తేదీ నుండి మార్చి 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఈ రోజు ఒక ప్రకటన లో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి/ఎఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు.ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు.చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విద్యార్థులకు ఆసక్తికర బోధనా పాఠాలు అందించాలి ... సామాజిక కార్యకర్త

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండలం బొంబాయిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని




ఎర్రగుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని బోధన విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయి, సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి, పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరీక్షించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా, ఆసక్తి కలిగించే విధంగా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి అభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం రుచికరంగా, పోషక విలువలతో ఉండాలని ఆదేశించారు.

## వి.ఓ బిల్డింగ్ నిర్మాణం శంకుస్థాపన

**భైంసా రూరల్,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం సిద్దూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వి.ఓ బిల్డింగ్ నిర్మాణం కోసం మొగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దూర్ గ్రామ సర్పంచ్ దుర్పతి బాయి(సుధాకర్),ఉప సర్పంచ్ అవినాష్,ఈసీ రాజ్ కుమార్,



ఏఈ శివ,మెంబర్లు ఆకాష్,భూషణ్,మాజీ సర్పంచ్ మారుతి, లింగ గ్రామ మాజీ సర్పంచ్ గణేష్,పాంగ్రి గ్రామ మాజీ సర్పంచ్ దిగంబర్ పటేల్,ఐకెపి రాములు,గ్రామ పెద్దలు సయ్యద్,గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు అందరూ కలిసికట్టుగా సహకరించాలని నాయకులు పిలుపునిచ్చారు

## ఘనంగా సైన్స్ ఎక్స్పో ఉత్సవాలు

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎక్స్పో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి- నర్సయ్య, వైస్ చైర్మన్ వెంకటస్వామి గౌడ్, ఏజీఎం అరవింద రెడ్డి, కో-ఆర్డినేటర్ నాగరాజు, ప్రైమరీ కోఆర్డినేటర్ జయ శ్రీ, కౌన్సిలర్లు హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశ్విని సైన్స్ ఎక్స్పో గురించి మాట్లాడి వివరించారు. ప్రైమరీ హై స్కూల్ విద్యార్థులు వారి అభివృద్ధికి అనుగుణంగా మోడల్స్ తయారు చేసుకొని వచ్చారు. వారు వారి మోడల్స్ ఎంతో చక్కగా వివరించారు ప్రేమలత (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ )డాక్టర్ పి చంద్రశేఖర్( అసిస్టెంట్ ప్రొఫెసర్ అఫ్ జువాలజీ) మరియు డాక్టర్ ఎన్ స్వప్న (లెక్చరాలిన్ మ్యాథమెటిక్స్) వారి హాజరై విద్యార్థుల మోడల్స్ ను పరిశీలించి వారికి బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... ఈ పాఠశాల సైన్స్ ఎక్స్పో చాలా బాగుందని విద్యార్థులు భవిష్యత్తులలో సైన్స్ రంగంలో బాగా రాణిస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన రోబో, ఎలక్ట్రానిక్ ఫ్యాక్టరీ ఎంతగానో ఆకర్షణంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ సుదీర్, ప్రైమరీ ఇంచార్జి శైలజ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి అశ్విని, పిటి ఉపాధ్యాయులు ఎల్ రమేష్ , అకౌంటెంట్ ఎం సురేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన శ్రీ లక్ష్మి నారాయణస్వామి ఉత్సవాలు.

**లోకేశ్వరం మండల్ సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం బాగాపూర్ గ్రామ శివారులో గల భక్తుల కోరిన కోరికలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ రాజ్యలక్ష్మి సహిత నారాయణ



స్వామి ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ నాలం సంతోష్ కుమార్ జోషి బృందం వారి కరకమలములచే ఆడంబరంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజైనా శనివారం ధ్వజారోహణ,యాగశాల ప్రవేశం,మూలవిరాటుకి పంచోపనిషత్తులతో అభిషేక పూజ,నాగపూజ,అగ్ని ప్రతిష్ఠాపన,నవగ్రహ పూజ,నవగ్రహ వాస్తు, యోగిని,మండప క్షేత్రపాల,మండపారాధన,శాంతి పాఠం,తులసి పూజ,మహా హారతి,తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి తీర్థం ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ.... 3వ,రోజైన సోమవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి కృపకు పాత్రులు అవ్వాలని తెలిపారు.

## కస్తూరిబా పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ డే..

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్ :**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో శనివారం ఘనంగా ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఓ కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం,భావోద్వేగాలతో కూడిన ఈ వేడుక అందరినీ ఆనందపరిచిందనీ అన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

సోన్ మండలం సిద్దులకుంట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భూమా రెడ్డి,సైన్స్ ఉపాధ్యాయులు బద్దం సాయరెడ్డి,కడారి దశరథ్,బి. నరేందర్, ముర్తూజాఖాన్,సుకన్య,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు అందజేత

**మందమర్రి, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి సింగరేణి ఏరియా వర్క్‌షాప్‌లో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉద్యోగులకు పదోన్నతి లభించింది. శనివారం వర్క్‌షాప్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో క్యాడర్ స్కీమ్‌లో భాగంగా అర్హత సాధించిన ఉద్యోగులకు ప్రమోషన్ పత్రాలను వర్క్‌షాప్ డివైజీఎం దూప్ సింగ్, ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాదుని సుదర్శన్ లు అందజేశారు. టి. అన్వేష్ (టర్నర్), ఎస్. రాజకుమార్ (వెల్డర్), యు. కృష్ణ కుమార్ (వెల్డర్)లకు ప్రమోషన్ పత్రాలు అందించారు. ఉద్యోగులకు మంజూరైన ప్రమోషన్లు వారి సేవలకు గుర్తింపుగా భావిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఉత్తర్వులు అందుకున్న ఉద్యోగులందరికి సహా ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ ఇంజనీర్లు సదానందం, శ్రీనివాస్, ఏఐటీయూసీ ఏరియా నాయకులు బానయ్య, వర్క్‌షాప్ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ఎగ్గెటి రాజేశ్వరరావు, యాక్టింగ్ పి.ఎ. రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన హౌసింగ్ ఏఈ

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండలంలోని కమ్మర్ గాం గ్రామాన్ని హౌసింగ్ ఏఈ అక్షిత శనివారం సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ



సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణంలో వాడవలసిన ఇసుక కంకర సిమెంటు సలాక్ ఏ విధమైన వాటిని ఎలా వాడాలనే దానిపై తెలియజేశారు. ప్రభుత్వాన్నిబంధనాల ప్రకారం పనులు జరుపుకుంటే బిల్లులు వెనువెంటనే రావడానికి తాను కృషి చేస్తానని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పోర్తేటి శ్రీహరి,వార్డ్

## డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మంచిర్యాల ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు న్యాయవిజ్ఞానం పెంచుకోవడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవిజ్ఞానంకొరకు నాలుగు రకాలైన అంశాల పైన షార్ట్ ఫిలిం లేదా,రీల్స్ వినూత్నంగా తయారు చేయవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఒక సువర్ణ




అవకాశం అన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నరేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాలచీఫ్ డిఫెన్స్ లీగల్ అథారిటీ సర్వీసెస్ ఎండి సందాని,డిప్యూటీ డిఫెన్స్ లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఆర్ శ్రీనివాస్, అసిస్టెంట్ డిఫెన్స్ లీగల్ అథారిటీ సర్వీసెస్ ఆర్ ఆర్ రాములు,కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం,విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాలుగోన్నారు.

## కార్మెల్ పాఠశాలలో జ్ఞాపకార్థ క్రీడా పోటీలు

**మందమర్రి, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి కార్మెల్ పాఠశాలలో ఫాదర్ జోలీ, ఫాదర్ చాకో ల జ్ఞాపకార్థం వాలీబాల్, కోకో క్రీడా పోటీలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు మందమర్రి, బెల్లంపల్లి, కాసిపేట, నెన్నెల మండలాలకు చెందిన 10 ప్రభుత్వ పాఠశాలల నుంచి మొత్తం 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సింగరేణి ఫారెస్ట్ అధికారి ఆర్ నవీన్ కుమార్, మందమర్రి సీఐ పర్స రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల దేహదారుడ్యాన్ని, శారీరక పుష్టిని, మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని, చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ రెక్స్ మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లో రాణించే లక్ష్యంతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని విద్యార్థులను ప్రోత్సహించారు. తదుపరి గెలుపొందిన విద్యార్థులకు మందమర్రి సీఐ రమేష్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు అమర్ కృష్ణ, సత్యనారాయణతో పాటు ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రగతికి ఆయన సేవలు మరువలేనివి

**దస్తురాబాద్, ఫిబ్రవరి 28 (సూర్య మేజర్ న్యూస్ :**

స్వగ్రామ పాఠశాల ప్రగతికి హార్టికల్చర్, సెరికల్చర్ రిటైర్డ్ కమిషనర్ శ్రీ లోక వెంకటరామిరెడ్డి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు విద్యా వాలంటీర్ల నియామకం, విద్యార్థుల మౌలిక సదుపాయాల కల్పన కోసం లక్ష రూపాయల భారీ విరాళాన్ని అందజేశారు. జీవితంలో ఎంతటి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నా అది కేవలం విద్యతోనే సాధ్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోల మహేష్, ఎంఈఓ గంగాధర్, పాఠశాల హెచ్ఎమ్ మహేష్, ఉపాధ్యాయులు వెంకట్ నారాయణ, శోభన్, రవీందర్, మహేష్, మంజుల. వీవీలు. గ్రామ నాయకులు శరత్ రెడ్డి, గంగన్న, సాయి, గోపి, మహేష్, సుధాకర్, గట్టు, రాము, తదితరులు విద్యార్థిని తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.



సూర్య

ఆదివారం 01 మార్చి 2026



### ప్రజా తీర్పును గౌరవించలేని

# మంత్రి వివేక్

**- తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అసత్యాలు ప్రచారం - సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

**రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్**

సిపిఐ, బిఆర్ఎస్ పార్టీల మధ్య చిచ్చుపెట్టి, అడ్డదారిలో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణల కుట్రలను క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలు గమనిస్తున్నారు అని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తెలిపారు. అధికార మదంతో, డబ్బు అహంకారంతో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ, అబద్ధపు ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలని చూడటం సిగ్గుచేటని విమర్శించారు.

ఎన్నికల పొత్తులో భాగంగానే సిపిఐ, బిఆర్ఎస్ కలిసి డాక్టర్ రాజా రమేష్ సతీమణి డాక్టర్ సంధ్యారాణిలను చైర్మన్ అభ్యర్థులుగా అధికారికంగా ప్రకటించాయని, వారిని క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలు హృదయపూర్వకంగా ఆశీర్వదించి అఖండ విజయాన్ని అందించారని గుర్తు చేశారు. ఇది రెండు పార్టీల మధ్య ఉన్న పరస్పర నమ్మకం, అవగాహనకు నిదర్శనమని, దీనిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. ప్రజా తీర్పును గౌరవించలేని మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపి వంశీకృష్ణ తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అడ్డదిడ్డంగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని రామడుగు లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ, బిఆర్ఎస్ మధ్య విభేదాలు ఉన్నాయంటూ పుకార్లు



సృష్టించడం వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఓటమిని అంగీకరించలేక చిచ్చు రాజేయడం రాజకీయ నైతికతకు విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు.

## సిద్ధాంతాలకు కట్టుబడిన పార్టీ సిపిఐ

గతంలో సిపిఐ అనేక పర్యాయాలు సర్పంచ్, ఎంపిపి పదవులను నైతికంగా గెలుచుకుందని, ఏనాడూ ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజా ఆశయాలకే కట్టుబడి పనిచేసిందని రామడుగు లక్ష్మణ్ వివరించారు. పదవుల కోసం సిద్ధాంతాలను అమ్ముకునే సంస్కృతి తమ వద్ద లేదని, అధికార దుర్వినియోగానికి తలొగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న అవకతవకలు, గెలిచిన అభ్యర్థుల పై దాడులు, ప్రజాప్రతినిధులపై ఒత్తిళ్లు తేవడం వంటి అప్రజాస్వామిక చర్యలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

అభివృద్ధి పనులను పక్కనబెట్టి, కేవలం అధికార బలంతో కౌన్సిల్ ఎన్నికలను అడ్డుకోవాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని ధ్వజమెత్తారు. ప్రజల అభిమతాన్ని తారుమారు చేయాలనే కాంగ్రెస్ యత్నాలు ఎంత చేసినా సఫలం కావని స్పష్టం చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో సిపిఐ, బిఆర్ఎస్ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, అభ్యర్థుల ఎంపిక కూడా పరస్పర అవగాహనతోనే జరిగిందని మరోసారి పునరుద్ఘాటించారు. ప్రజా తీర్పే పరమాధికారమని, ఆ తీర్పును గౌరవించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని అన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సిపిఐ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని, కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను, విష ప్రచారాలను ప్రజలు నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యకుడు బాల్క సుమన్ పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం కూడా క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠం కోసం పెట్టినవే అని, న్యాయస్థానాలు సైతం అక్రమ కేసులకు, పిటి వారంట్లను తిరస్కరించడం లాంటి చర్యలు మంత్రి కుట్రలు బట్టబయలు చేస్తున్నాయి అని స్పష్టం చేశారు. మంత్రి అండదండలతో, మంత్రి ధన దాహంతో దాడులకు తెగబడిన కాంగ్రెస్ నాయకులు భవిష్యత్తులో తప్పక చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని, ప్రజాస్వామ్యంలో న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉంది అని, మంత్రి వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కు నిబద్ధత నిజాయితీ ఉంటే క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మెన్ ఎన్నికల సమయంలో జరిగిన ఘటనలపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి వాష్‌రూమ్ వెళ్తున్నానని చెప్పి, సుమారు 30 నిమిషాల పాటు బయట గడపడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, ప్రమాణ స్వీకారం పూర్తయిన తర్వాత కూడా హాల్లో ప్రలోభాలకు లొంగని అభ్యర్థులను దారికి తెచ్చుకోవడానికే, వాష్‌రూమ్ పేరిట బయటకు వచ్చి రహస్యంగా చర్చలు జరిపారని మండిపడ్డారు. ఒక అభ్యర్థిని రెచ్చగొట్టి, కావాలనే గందరగోళం సృష్టించి ఎన్నికను వాయిదా వేయించేలా కుతంత్రం చేశారని దుయ్యబట్టారు. ఈ ఆరోపణలు వాస్తవం కాకపోతే బహిరంగ చర్చకు సిద్ధం కావాలని, లేదా అక్కడ జరిగిన పరిణామాలకు సంబంధించిన సిసిటివి విజువల్స్ ను బాహ్య ప్రపంచానికి వెల్లడించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. మీ హుందాతనాన్ని కాపాడుకోండి, ఒక మంత్రిగా, మీ కుటుంబ నేపథ్యం మరియు రాజకీయ చరిత్రను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా నిబద్ధతతో వ్యవహరించాలని హితవు పలికారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి, ఎన్నికను సజావుగా, పారదర్శకంగా నిర్వహించడంలో మీ హుందాతనాన్ని ప్రదర్శించాలని సూచించారు. అప్రజాస్వామిక పద్ధతులతో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు, మిట్టపల్లి పౌలు, కామెర దుర్గరాజ్, వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, కాదండి సాంబయ్య, ఎగుడా మొండి, మామిడి గోపి, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి గాజుల మణెమ్మ, మహిళ నాయకురాలు రోడ్డ తిరుమల, సిపిఐ నాయకులు, ఇరవేణి రవీందర్, బండారి రాజేష్, కే దేవానంద్, గుడిసెల గురువయ్య, శఠగొపం గోపం కిష్టయ్య, మాదాస్ శంకర్, బోయపోతుల కొమురయ్య, జంగపల్లి సత్యనారాయణ, అక్కల శంకర్, రోడ్డ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

---

## జిల్లాలో పలువురికి కారుణ్య నియామకాల ద్వారా పోస్టుల భర్తీ - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.** జిల్లాలో కారుణ్య నియామకల ద్వారా పోస్టులు భర్తీ చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 29 కారుణ్య నియామకాల సంబంధించి 20 నియామకాలను పూర్తి చేసినట్లు వివరించారు. 20 పోస్టులలో.. 13 జూనియర్ అసిస్టెంట్ 6 ఆఫీస్ సబార్డినేట్, 1 కామాటి పోస్టును భర్తీ చేశామని అన్నారు. వీరిని వివిధ శాఖలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. మిగతా 9 పోస్టులు రోస్టర్ అంశాలతో ముడిపడి ఉన్నందున ఆ పోస్టులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. కారుణ్య నియామకాలు అన్ని నియమ నిబంధనలు పాటిస్తూ, కౌన్సిలింగ్ నిర్వహించి, పారదర్శకంగా పూర్తి చేశామని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

## మండల పరిషత్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

**మందమర్రి, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.** పట్టణంలోని విద్యానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో భారత మహా శాస్త్రవేత్త సి.వి. రామన్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్ర ప్రాజెక్టులను ఆకర్షణీయంగా ప్రదర్శించారు. ప్రయోగాలు, మోడల్స్, పోస్టర్ల ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకత, ప్రాక్టికల్ జ్ఞానాన్ని చూపే వేదికలుగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ సైన్స్ డే వేదిక విద్యార్థుల్లోని సృజనాత్మకత, పరిశోధనా చతురత వెలికి తీయడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సి.వి. రామన్ పేరిట నిర్వహించే యువ జనియస్ అవార్డులు, సైన్స్ పోటీలు, ప్రోగ్రాముల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి, పరిశోధనా దృక్పథం మరింత పెరుగుతున్నదని ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులు ఒకరితో ఒకరు ఆలోచనలు పంచుకుని, అభిరుచి కలిగిన ప్రాజెక్టులను టీమ్ గా తయారు చేసే ప్రేరణా వేదికలుగా మారుతున్నాయని, సైన్స్ పట్ల మక్కువ పెంచుకుని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాజ్ కుమార్, చైర్మన్ స్వాతి, సమైక్య సంఘ ఆర్పీలు అరుణ, జ్యోతి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

---

## టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ క్యాలండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లాటీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ మంచిర్యాల జిల్లా



క్యాలెండరు ను ఆవిష్కరించిన మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.అనంతరం శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర రావు మాట్లాడుతూ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ క్యాలెండర్ చాలా బ్రహ్మాండంగా తయారు చేశారని అన్నారు.ఈ క్యాలెండర్ ప్రతి ఉద్యోగికి చాలా ఉపయోగపడుతుందనిఅన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, మంచిర్యాల నియోజకవర్గం అభివృద్ధిలో ప్రతి ఒక్క ఉద్యోగి తమ వంతు ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడాలని అన్నారు .తదుపరి టిఎన్జీవో హౌసింగ్ సొసైటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ చేసినందుకు శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు.హౌసింగ్ సొసైటీకి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలని కోరారు .శాసన సభ్యులు టిఎన్జీవో హౌసింగ్ సొసైటీకి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ జిల్లా కమిటీ తరపున శాసన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టిఎన్జీవో హౌసింగ్ సొసైటీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి హబీబ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు మొండయ్య,సభ్యులు భూముల రామ్మోహన్, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, ప్రసాద్,నాగుల గోపాల్, కళావతి,అండాలు, వసుమతి, సంపత్,చంద్రశేఖర్ రెడ్డి, రవి కిషోర్, లక్ష్మీ నారాయణ, రమేష్, శ్రీదర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

---

### బాధిత కుటుంబానికి

## జీవీ రమణరావు సాయం

**కుంటాల,ఫిబ్రవరి 28,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలం ఓలాలో ఇటీవల ఓ నిరుపేద కుటుంబానికి చెందిన



ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమవగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ అరుణ-రమణారావు ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వ సాయం అందించేటట్టు చూస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. వెంట గ్రామ సర్పంచ్ కట్ట రవి, విడిసి చైర్మన్ నర్సింలు, సదాశివ పటేల్, సుదర్శన్ పటేల్, మల్లేష్, రాందాస్ లింగం తదితరులు ఉన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**మందమర్రి, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని మార్కెట్ ఏరియాలో టైలర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మార్కెట్ ప్రాంతంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో మేరు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వ్యాపార సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, గంప ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇటీవల మేరు సంఘం గౌరవ అధ్యక్షులు రాయబారపు జనార్ధన్ మృతి చెందడంతో కార్యక్రమ ప్రారంభంలో 2 నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం అతిథులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేరు సంఘం ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ దర్జీ వృత్తి పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. టైలర్లు, బోటిక్, మిషన్, మగ్గం వర్క్ చేసే వారికి ప్రభుత్వం సబ్సిడీతో పనిముట్లను అందిస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపాధి మరింతగా లభిస్తుందని కోరారు. వ్యాపార సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ, టైలర్ల వ్యాపారాభివృద్ధికి అవసరమైన సబ్సిడీ రుణాలు బ్యాంకుల ద్వారా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్కెట్ వ్యాపార సంఘం ఆధ్వర్యంలో టైలర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం ఉపాధ్యక్షులు గట్ల సారంగపాణి, గంగన్న, రాయబారపు సుజిత్, కీర్తి శ్రీనివాస్, రాయబారపు రజిత, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, శివకుమార్, శ్రీనివాస్, సత్తయ్య, సుధాకర్, రాము, మూర్తి, శంకర్, గౌస్, కొమురయ్య, గోపి, నరేష్, నస్రిన్, షాహీన్, శ్రీనివాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

---

### పదవి విరమణ పొందిన అధికారికి

## ఘన సన్మానం

**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి సంస్థలు సుదీర్ఘకాలం సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న సర్వే డిపార్ట్ మెంట్ సూపరెండెంట్ (జిఎంఆఫీస్) గుబ్బల వెంకటేశ్వరరావును ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ఘనంగా సన్మానించారు. శనివారం ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన పదవి విరమణ వీడ్కోలు సన్మాన సభ లో ఏరియా జిఎం, జిఎం కార్యాలయం అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగి కి అనివార్యమన్నారు.



పదవి విరమణ పొందిన అధికారి సుదీర్ఘ కాలం సంస్థకు సేవలందించి సంస్థ అభివృద్ధి కి కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్, డిజిఎం పర్సనల్ అశోక్, ఏరియా సర్వే అధికారి దేశాయ్, జిఎం కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.